

బీజేపీ మండల అధ్యక్షుడిగా మధుసూదన్‌రావు

జన్నారం, మార్చి 30: జన్నారం మండల బీజేపీ అధ్యక్షుడిగా ఉండవరపు మధుసూదన్‌రావు నియమితులయ్యారు. ఆయనను నియమిస్తూ శనివారం జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీష్‌జైన్ నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో వెంకటకృష్ణ, బద్రినాయక్, వంకర్, గోపాల్ పాల్గొన్నారు.



రంజాన్ వేళలు
ఇఫ్తార్ | 6:31
ఆదివారం
సహర్ | 4:48
సోమవారం

తల్లి ఆశీర్వాదం తీసుకున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి



జన్నారం, మార్చి 30: ఆదిలాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ శుక్రవారం రాత్రి తిమ్మాపూర్ గ్రామంలో తల్లి కనక భూదమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. సుగుణ స్వగ్రామం మండలంలోని తిమ్మాపూర్ గ్రామం. కాంగ్రెస్ టికెట్ సాధించి స్వగ్రామానికి వచ్చిన ఆమెకు గ్రామస్థులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు జాడి గంగాధర్, ఎంపీటీసీ వెంకటస్వామి, నాయకులు రవి, వెంకటస్వామి, భూమయ్య, ఏదవయ్య, శాంతయ్య, చంద్రయ్య, శివాజీ, లచ్చయ్య, నరసయ్య, శంకరయ్య, మల్లేష్, రాజన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దీపాదాస్ మున్షీని కలిసిన ఎమ్మెల్యేలు



బెల్లంపల్లి, మార్చి 30 : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌వెంకటస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీలు పాల్గొన్నారు.

గణనీయంగా తగ్గిన ఎల్లంపల్లి నీటిమట్టం



మిషన్ భగీరథ పంప్ హౌజ్ వద్ద తగ్గిన నీరు

- 20.175 టీఎంసీలకు ప్రస్తుతం 8.131 టీఎంసీల నీరు
- గతేడాదితో పోలిస్తే 4 టీఎంసీలు తగ్గిన లెవల్
- జూన్ వరకు తాగునీటికి ఇబ్బంది లేదని వెల్లడి
- వారం రోజుల్లో సాగునీటి సరఫరా నిలిపివేత

మంచిర్యాల, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): హాజీపూర్ మండలం గుడిపేట గ్రామంలోని గోదావరిపై నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటిమట్టం గణనీయంగా తగ్గింది. ఎండలు ముదరడం, మరోవైపు వివిధ పనుల నిమిత్తం నీటి కేటాయింపులతో ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు చేరింది. ప్రాజెక్టు నుంచి సాగు, తాగునీటి అవసరాలకు పెద్ద మొత్తంలో నీటిని వినియోగిస్తున్నారు.

● నీటి కేటాయింపులు ఇలా....

ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తాగు, సాగు నీరు, తదితర పనుల నిమిత్తం నీటి కేటాయింపులు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం ప్రాజెక్టు నుంచి 579 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. సాగు కోసం గూడెం లిఫ్ట్ పంప్‌హౌజ్‌కు 145 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, హైద్రాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం హైద్రాబాద్ మెట్రో వర్క్ స్కీం (హెచ్‌ఎండబ్ల్యుఎస్)కు 313 క్యూసెక్కులు, రామగుండంలోని ఎన్టీపీసీ పంప్ హౌజ్‌కు 121 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో నీటి మట్టం తగ్గుముఖం పట్టడంతో వేమునూరు పంప్ హౌజ్, నంది మేడారంలోని నంది పంప్‌హౌజ్‌లకు ప్రస్తుతం నీటి విడుదల నిలిపివేశారు.

● తాగునీటికి ఇబ్బంది లేదు

తాగునీటి అవసరాలకు ఇబ్బంది లేదని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీరు మరో మూడు మాసాల వరకు తాగునీటి అవసరాలు తీరుస్తుందని అంటున్నారు. అయితే ప్రాజెక్టు నుంచి సాగునీటిని మాత్రం వారం రోజుల్లో నిలిపివేయనున్నట్లు తెలిపారు. మరోవైపు యాసంగి సీజన్‌లో పంటలు దాదాపుగా చేతికొచ్చినందున సాగునీటి అవసరం ఉండదు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందినందున గూడెం పంప్ హౌజ్‌కు నీటి సరఫరాను నిలిపివేయనున్నారు. అయితే హెచ్‌ఎండబ్ల్యుఎస్‌తోపాటు ఎన్టీపీసీ అవసరాలకు క్రమం తప్పకుండా నీటి సరఫరా చేయనున్నారు.

● అందుబాటులో 8.13 టీఎంసీలు

వేసవి కాలం కావడంతో ఎండలు ముదరడం, నీటి ఆవిరి శాతం ఎక్కువగా ఉండటంతో ఎల్లంపల్లి ప్రా జెక్టులో నీటిమట్టం గణనీయంగా తగ్గిపోయింది. ప్రాజెక్టులో ప్రస్తుతం 8.13 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉంది. ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా శనివారం 8.131 టీఎంసీలకు పడిపోయింది. గతేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 12.46 టీఎంసీల నీరు అందుబాటులో ఉండగా, ఈ ఏడాది ఇప్పటి వరకు నాలుగు టీఎంసీల మేర నీటి మట్టం తగ్గింది.

● రివర్స్ పంపింగ్‌తో పనిలేకుండానే

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుల సముదాయం నుంచి రివర్స్ పంపింగ్‌తో పనిలేకుండానే ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటితో ప్రజావసరాలు తీరడం గమ నార్హం. గతేడాది జూలైలో కురిసిన భారీ వర్షాలకు కాళే శ్వరం ప్రాజెక్టుల సముదాయం కుంగిపోవడంతో రివర్స్ పంపింగ్‌ను అధికారులు నిలిపివేశారు. రివర్స్ పంపింగ్ ద్వారా ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో పూర్తిగా తగ్గిపోగా, వరదల రూపంలో వచ్చిన నీటితోనే ఇంతకాలం నెట్టుకు వస్తున్నారు. వరద రూపంలో ప్రాజెక్టులోకి చేరిన నీరు ప్రస్తుతం 8.13 టీఎంసీలు ఉండగా, జూన్ వరకు తాగునీటి అవసరాలకు సరిపోతాయని అధికారులు చెబుతున్నారు.



ఎల్లంపల్లి ప్రాజెక్టులో తగ్గిన నీటి మట్టం

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

- కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్సీ పురాణం

- అదేబాటలో మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి



సీఎంను కలిసిన పురాణం

మంచిర్యాల, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. పార్టీకి చెందిన సీనియర్ నాయకులు ఒక్కొక్కరుగా కారు దిగుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈనెల 20న పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి లేఖను కేసీఆర్‌కు పంపారు. పురాణం చేరికకు సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి చేతుల మీదుగా ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. కొంతకాలంగా బీఆర్ఎస్ అధిష్ఠానంపై అసంతృప్తితో ఉన్న పురాణం ఐదు నెలలుగా పార్టీ మారాలనే ఆలోచనతో ఉన్నారు. దాదాపు 14 సంవత్సరాల పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన తనకు తిరిగి ఎమ్మెల్సీ పదవి వస్తుం దని భావించారు. అధిష్ఠానం మొండి చేయి చూపి ఎన్ఆర్ఐ దండే విఠల్‌కు అవకాశం ఇచ్చింది. అనంతరం మంచిర్యాల అసెంబ్లీ టికెట్ ఆశించి భంగపడ్డారు. అప్పటి నుంచి పార్టీ మారాలనే తలంపుతో ఉన్న ఆయన బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో ప్రయత్నాన్ని విరమించుకున్నారు. తాజా పరిణామాలతో ఆయన శనివారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

అరవిందరెడ్డిదీ అదేదారి?



మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. హైదారాబాద్ మేయర్ విజయలక్ష్మి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధమైంది. విజయలక్ష్మి భర్త మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డికి బంధువు కావడంతో వారి వెంటే పార్టీ చేరాలనే నిర్ణయానికి వచ్చారు. ఒకటి రెండు రోజుల్లో గడ్డం అరవిందరెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.

తునికాకు సేకరణపై నీలి నీడలు



- కాంట్రాక్టర్లు ముందుకురాక ఖరారు కాని టెండర్లు
- దాటిపోయిన ప్రూనింగ్ సమయం
- జిల్లాలో 21 యూనిట్లకు 11 టెండర్లు పూర్తి
- 10 యూనిట్లలో ఆకు సేకరణ లేనట్టే..
- అటవిశాఖే ఆకు సేకరించాలని కోరుతున్న కూలీలు

నెన్నెల, మార్చి 30: పల్లె జనానికి ఆకుల రూపంలో కాసులు కురిపించే తునికాకు సేకరణపై నీలినీ డలు కమ్ము కున్నాయి. కొమ్మకొట్టే కాలం దాటిపోయింది... ఆకు సేకరణ సమయం ముంచుకొస్తోంది. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ఈ ఏడు పూర్తిస్థాయిలో తునికాకు సేకరణ ప్రశ్నార్థకంగా మారింది. దీంతో ఉపాధి కోసం ఎదురు చూస్తున్న కూలీల ఆశలు నీరుగారి పోతున్నాయి.

వేసవిలో గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించే తునికాకు సేకరణ టెండర్లపై కాంట్రాక్టర్లకు ఆసక్తి తగ్గుతోంది. ఈ యేడు ఆకు సేకరణ కోసం జిల్లాలో 21 యూనిట్లకుగాను రెండుసార్లు టెండర్లు పిలిచారు. వాటిలో 11 మాత్రమే అమ్ముడుపోగా మిగతా 10 యూనిట్లకు టెండర్లు ఖరారు కాలేదు. సగం యూనిట్లు అమ్ముడు పోకపోవడంతో ఆకు సేకరణ లక్ష్యం 50 శాతానికి పడిపోనుంది. ఇప్పటికే టెం దర్లు పూర్తి చేసుకుని ప్రూనింగ్ పూర్తి చేసుకోవాల్సి ఉంది. మరోసారి టెండర్లు పిలిచేందుకు తగిన సమ యం కూడా లేదు. దీంతో 10 యూనిట్లలో ఆకు సేకరణ లేదని స్పష్టమవుతోంది.

● దూరమవుతున్న ఉపాధి

గ్రామీణ ప్రజలకు తునికాకు సేకరణతో అనాదిగా వస్తున్న ఉపాధి క్రమేపీ దూరం అవుతోంది. వ్యవ సాయ పనులు లేని వేసవి కాలంలో బీడీ ఆకు సేకరణ ఉపాధి నిచ్చేది. ఒక్కొక్కరికి రోజుకు రూ.300ల నుంచి రూ.500ల వరకు గిట్టుబాటయ్యేది. పైగా వేల రూపాయల లాభాల బోనస్ వచ్చేది. జిల్లాలో వేసవిలో సుమారుగా 30 వేల మందికి పైగా కూలీలు ఉపాధి పొందేవారు. ఆకు సేకరణ కోసం అడవి బిడ్డలు తెల్లారక ముందే అటవి బాట పట్టే వారు. చెట్టు, పుట్ట, గుట్ట తిరిగి ఆకు సేకరించేవారు. కట్టలు కట్టి కల్లాలకు తరలించేవారు. నెల రోజుల పనితో ఆర్నె ళ్లకు సరిపడ భత్యం లభిస్తుండటంతో ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేవారు. ఈ యేడు 50 ఆకుల కట్టకు రూ.3 చెల్లిస్తున్నారు. అటవీశాఖ తునికాకు కూలీలకు జాబ్‌కార్డు అందజేసి బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. ఆకు సేకరణలో వచ్చే ఆదా యాన్ని కూలీలకే బోనస్ రూపంలో చెల్లిస్తుండటంతో పల్లె జనానికి గిట్టుబాటు అయ్యేది. కల్లాల నిర్వహణ, కట్టలు తిప్పడం, బస్తాలు నింపడం, బీడీల తయారీ తదితర పనులతో ఉపాధి పొందేవారు. పది యూనిట్లలో ఆకు సేకరణ లేకపోవడంతో వారంతా ఈ సారి నిరాశలో ఉన్నారు. టెండర్లు ఖరారుకాని యూనిట్లలో అటవీశాఖ తునికాకు సేకరణ చేపట్టాలని కోరుతున్నారు.

● తగ్గిన డిమాండ్...

జిల్లాలోని బీడీ ఆకు నాణ్యత కలిగి ఉంటుందని గతం లో ఇక్కడ యూనిట్లు దక్కించుకునేందుకు కాంట్రాక్టర్ల మధ్య పోటీ ఉండేది. ఇక్కడి నుంచి పొరుగు రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్, బర్మా, శ్రీలంక లాంటి విదేశాలకు తుని కాకు ఎగుమతి చేసేవారు. రెండేళ్లుగా సేకరించిన ఆకు అమ్ముడు పోకుండా గోదాముల్లోనే ఉంది. దీనికి తోడు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో తక్కువ ధరకు నాణ్యమైన ఆకు లభిస్తుందని కాంట్రాక్టర్లు పక్క రాష్ట్రాలకు వెళుతున్నారు. దీంతో జిల్లాలో తునికాకు సేకరణ టెండర్లకు స్పందన కరువవుతోంది.

● పది యూనిట్లలో ఆకు సేకరణ లేనట్టే

మంచిర్యాల జిల్లాలో 1761 చదరపు కిలోమీటర్లలో అడ వులు విస్తరించి ఉన్నాయి. జన్నారం, మంచిర్యాల, బెల్లం పల్లి, చెన్నూరు అటవీ డివిజన్లు ఉన్నాయి. 21 యూనిట్లలో 158 కళ్లాలు ఏర్పాటు చేసి 31 వేల స్టాండర్డు బ్యాగుల ఆకు సేకరణను లక్ష్యంగా పెట్టుకున్నారు. మంచిర్యాల డివిజన్‌లో 9 యూనిట్లకుగాను 65 కళ్లాల్లో 8 వేల స్టాండర్డు బ్యాగులు, చెన్నూరు డివిజన్‌లో 8 యూనిట్లకుగాను 48 కళ్లాల్లో 15,100 స్టాండర్డ్ బ్యాగులు, బెల్లంపల్లి డివిజన్‌లో 4 యూనిట్లకు 45 కళ్లాల్లో 7,900 స్టాండర్డు బ్యాగుల తునికాకు సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నారు. గుత్తేదార్లు ముందుకు రాకపోవడంతో జిల్లాలో 21 యూనిట్లకు గాను 11 మాత్రమే టెండర్ అయ్యాయి.

వేసవిలో పని లేక రికాం ఉండుడే...

- జంబి చీకటి, గిరిజన కూలీ, నెన్నెల



వేసవి కాలంలో వ్యవసాయ పనులు ఉండవు. కూలీ పనులు దొరకవు. యేటా తునికి ఆకులకు పోతే పైసలు అచ్చేటియి. ఆకుల కోసం చిన్నాపెద్దా కలిసి అడవికి పోయే టోల్లం. రోజుకు ఒకరికి నాలుగు వందల దాక గిట్టుబాట య్యేది. ఈ సారి నెన్నెల యూనిట్ అమ్ముడు పోలేదట. చాక్‌తరాస్ కూడా చేయలేదు. ఆకుల కల్లం పెట్టమని అంటున్నరు. పని లేక ఇక రికాం ఉండుడే.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత



ఈజీఎస్ కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఫారెస్టు డీఆర్‌వో

కాసిపేట, మార్చి 30: అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని బెల్లంపల్లి ఫారెస్టు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్‌నాయక్ పేర్కొన్నారు. శనివారం ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని కొండాపూర్, మల్కేపల్లి అటవీ శివారు ప్రాంతాల్లో ఉపాధి కూలీలకు అడవి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ అడవులను సంరక్షించడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. అటవీ ప్రాంతానికి వెళ్లేవారు అగ్గి పెట్టెలతో బీడీలు, సిగరెట్‌లు కాల్చి పారేయడం, ఇప్ప పువ్వు సేకరణలో చెట్టు కింద మంటలను ఏర్పాటు చేయవద్దన్నారు. అడవుల రక్షణ కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పొదుపుతోనే బంగారు భవిష్యత్



మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ అబ్దుల్ మాలిక్

మందమర్రిరూరల్, మార్చి 30: పొదుపుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని ఎస్‌బీఐ కళ్యాణిఖని మేనేజర్ అబ్దుల్ మాలిక్ పేర్కొన్నారు. శనివారం ఆదర్శ పాఠశాలలో పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ పథకంలో భాగంగా బాలికలకు ఆర్థిక అవసరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాటాడుతూ ప్రతీ విద్యార్థి బ్యాంకు లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు నెంబరు, ఓటీపీ నెంబర్లు అడిగితే చెప్పవద్దన్నారు. డబ్బులను పొదుపు చేసుకోవడం ద్వారా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. జీసీఈసీ ఇన్‌చార్జి సుష్మమాధురి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ వైద్యుల దినోత్సవం



వైద్యులను సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 30: ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్‌లు ప్రియాంక, వంశీ, ప్రశాంత్‌లను సన్మానించారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ భాస్కర్‌రెడ్డి, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ సతీష్, కార్యదర్శి చందూరి మహేందర్, సభ్యులు సత్యపాల్‌రెడ్డి, సంతోష్‌కుమార్, కిషన్, చంద్రమోహన్‌గౌడ్, రక్తనిధి కేంద్రం సిబ్బంది మాధవి, రాజేష్, సౌందర్య, మౌనిక, మల్లేశ్వరి, శైలజ, లక్ష్మీ, మణికంత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణాధ్యక్షురాలిగా కళ్యాణి



బెల్లంపల్లి, మార్చి 30: బీజేపీ పట్టణ అధ్యక్షురాలుగా పట్టణానికి చెందిన దార కళ్యాణి నియమితులయ్యారు. ఆమెను నియమిస్తూ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకటకృష్ణ, రజనీష్‌జైన్, దుర్గం అశోక్‌లు శనివారం నియా మకపత్రాన్ని అందించారు. బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 30: లోక్‌సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం హైద్రాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్, 25 వరకు నామినేషన్‌ల స్వీకరణ, 26న పరిశీలన, 29న ఉపసంహరణ, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటాయని, 6 వరకు ఎన్నికల ప్రక్రియ ముగిస్తుందన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు వాహనాల తనిఖీలు, చెక్‌పోస్టుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పా ట్లను చేయాలన్నారు. ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియో గించుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం ఎన్నికల అధికారులతో కలెక్టర్ బదావత్ సంతోష్ సమా వేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కోసం పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ఎన్నికల ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి పన్నులు చెల్లించాలి

ఏసీసీ, మార్చి 30 : మంచిర్యాల మున్సిపాలిటీకి పట్టణ ప్రజలు ఇంటి పన్నులు, నీటి పన్నులు, ఇతర పన్నులను ఆదివారంలోగా చెల్లించాలని కమిషనర్ మారుతి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 31నాటికి ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

నేరస్తులకు శిక్ష పడేలా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

ఏసీసీ, మార్చి 30: నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం కమిషనరేట్ హెడ్ క్వార్టర్‌లో జిల్లాలోని పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని, పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో త్వరగా చార్జీషీట్ దాఖలు చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పరిశోధనతో సమగ్ర విచారణ చేపట్టి నేరాల నియంత్రణ చేసి చట్టపరంగా సాక్ష్యాధారాలతో నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. తీవ్ర నేరాలకు సంబంధించిన కేసులు, హ్యూమన్‌రైట్స్ కమిషన్‌కు సంబంధించిన అప్పీలు పిటీషన్‌లను త్వరగా పరిష్కరించాలన్నారు. విచారణలో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఎస్సీ ఎస్టీ కేసుల్లో 60 రోజుల్లోవిచారణ పూర్తి చేయాలన్నారు. ప్రతి కేసులో నాణ్యమైన విచారణ చేపట్టాలని, పారదర్శకంగా కేసులను పరిష్కరించాలన్నారు. బాధితుల ఫిర్యాదుకు, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి తగిన సలహాలు, సూచనలు అందించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని రౌడీషీటర్ల కదిలికలను గమనించాలన్నారు. మంచిర్యాల డీసీపీ అశోక్‌కు మార్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర్లు, రవికుమార్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు



దండేపల్లి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

ఏసీసీ, మార్చి 30: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిసాయి. ఈనెల 18న పరీక్షలు ప్రారంభమయ్యాయి. శనివారం సాంఘిక శాస్త్రం పరీక్షకు జిల్లాలోని 52 పరీక్ష కేంద్రాల్లో రెగ్యులర్ విద్యార్థులు 9298 మందికి 9275 మంది హాజరు కాగా 23 మంది గైర్హాజరయ్యారు. బ్యాక్‌లాగ్ విద్యార్థులు 5 మందికి ఐదుగురు హాజరయ్యారు. మొత్తం 9303 మంది విద్యార్థులకు గాను 9280 మంది పరీక్షకు హాజరయ్యారు. మొత్తం విద్యార్థుల్లో హాజరైన వారు 99.75 శాతం. డీఈవో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 3 పరీక్ష కేంద్రాలను, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ 2 పరీక్ష కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 16 పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఏప్రిల్ 1న జరగనున్న ఒకేషనల్ పరీక్షకు సంబంధించి జిల్లాలో పది పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

దండేపల్లి: దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో ఈనెల 18 నుంచి ప్రారంభమైన పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారంతో ముగిసాయి. హమ్మయ్య పరీక్షలు ముగిసాయంటూ విద్యార్థులు ఆనందం వ్యక్తంచేశారు. పరీక్ష అనంతరం విద్యార్థులు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని వీడ్కోలు చెప్పుకున్నారు.

కౌటాలలో పోలీసుల కార్డన్ సెర్చ్



గ్రామస్థులతో మాట్లాడుతున్న సీఐ సాదిక్ పాషా

కౌటాల, మార్చి 30: మండలకేంద్రంలోని వీరభద్ర కాలనీలో కౌటాల సీఐ సాదిక్‌పాషా ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటిపత్రాలులేని, నెంబర్‌ప్లేటులేని20వాహనాలను స్వాధీనపర్చుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో జరిగేలా ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఎలాంటి గొడవలకు తావు లేకుండా ఎన్నికల నియమావళి ప్రకారం ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు.

ప్రజలకు భరోసా కల్పించేందుకే కవాతు

లింగాపూర్, మార్చి 30: ప్రజలకుభరోస కల్పించేందుకే కవాతు నిర్వహిస్తున్నామని జైనూర్‌సీఐ అంజయ్య అన్నారు. శనివారం మండలంకేంద్రం తోపాటు మండలంలోని కొత్తపల్లి, కంచన్‌పల్లి, ఘూంనూర్, వంకామద్ది, తదితర గ్రామాల్లో సీఆర్పీఎఫ్ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలునిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రజలు పోలీసులకు మధ్యస్నేహపూర్వక వాతావరణం కోసమే ఈకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు ప్రవీణ్ కుమార్, సందీప్, మాధవ్‌రావు పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

టీవీ, సోషల్ మీడియా చానళ్లలో తప్పుడు ప్రచారం

» 10 సంస్థలకు నోటీసులు పంపా: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కొన్ని టీవీ చానళ్లతోపాటు, యూట్యూబ్, సోషల్ మీడియా సంస్థలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ లీగల్ నోటీస్‌లు పంపించారు. ఇప్పటికే పలు చానళ్లకు లీగల్ నోటీస్‌లు పంపిన కేటీఆర్.. శనివారం మరో 10 సంస్థలకు లీగల్ నోటీస్‌లు పంపించారు. తనను, తన కుటుంబాన్ని బద్నాం చేయాలనే కుట్రలో భాగంగా అసత్య ప్రచారాలు, కట్టు కథలు అల్లుతున్నాయని, అందుకే ఆయా మీడియా సంస్థలకు నోటీసులు పంపినట్లు కేటీఆర్ వెల్లడించారు. మీడియా ముసుగులో అవన్నీ కుట్ర చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. అయితే ఇప్పటికే కొన్ని మీడియా సంస్థలు తప్పు తెలుసుకుని వీడియోలు తీసివేసినట్లు తనకు సమాచారం అందించాయన్నారు. వారంలోగా మిగతా చానళ్లు కూడా తీసివేయాలని, లేదంటే వాటిపై చట్టప్రకారం ముందుకెళ్తామని శనివారం కేటీఆర్ ఒక ప్రకటనలో తెలిపారు.

కేసీఆర్ అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

» విదేశాలకు పారిపోకుండా పాస్‌పోర్టును సీజ్ చేయాలి

» హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో జేఏసీ ఫిర్యాదు

హుస్నాబాద్, మార్చి 30: బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో నియోజకవర్గ జేఏసీ నాయకులు ఫిర్యాదు చేశారు. అవినీతికి పాల్పడిన కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, కవిత, సంతోష్‌రావు విదేశాలకు పారిపోకుండా వారి పాస్‌పోర్టులు సీజ్ చేయాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సచివాలయనిర్మాణం, వరంగల్ జైలు కూల్చివేత, గొర్ల పంపిణీ, దళిత బంధు, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతులు, ధరణి పేరిట భూ కబ్జాలు తదితర అంశాలపై రూ.లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు.

ఏళ్లు గడిచినా గుర్తింపు లేదని..

» సీఎం నివాసం వద్ద కాంగ్రెస్ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

బంజారాహిల్స్, మార్చి 30, (ఆంధ్రజ్యోతి): పార్టీలో చేరి సంవత్సరాలు గడుస్తున్నా తనకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఓ కాంగ్రెస్ కార్యకర్త సీఎం నివాసం వద్ద ఆత్మహత్యాయత్నం చేశాడు. వరంగల్ జిల్లా భూపాలపల్లికి చెందిన కృష్ణ సాగర్ నగరంలోని రాజీవ్‌నగర్‌లో నివాసం ఉంటూ వ్యాపారం చేస్తున్నాడు. కాంగ్రెస్ కార్యకర్తగానూ వ్యవహరిస్తున్నాడు. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్దకు శనివారం కారులో వచ్చాడు. సీఎంను కలిసేందుకు ప్రయత్నించగా భద్రతా సిబ్బంది వారించారు. దీంతో కృష్ణ సాగర్ తనతో తెచ్చుకున్న డీజిల్ పోసుకొని నిప్పు అంటించుకుంటానంటూ బెదిరించాడు. అక్కడే ఉన్న పోలీసులు స్పందించి జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కృష్ణసాగర్ మాట్లాడుతూ తాను సీఎం రేవంత్‌తోపాటు టీడీపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చినట్టు చెప్పాడు. పార్టీలో ఏళ్లుగా పనిచేస్తున్నా గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

జూన్1 నుంచి ఇంటర్ కాలేజీల ప్రారంభం

హైదరాబాద్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): వచ్చే విద్యాసంవత్సరానికి (2024-25) సంబంధించిన అకడెమిక్ క్యాలండర్‌ను ఇంటర్ బోర్డు శనివారం ప్రకటించింది. దీనిప్రకారం జూన్ 1 నుంచి కొత్త విద్యాసంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయి. నవంబరు 18 నుంచి అర్థ సంవత్సర పరీక్షలు, 2025 జనవరి 20 నుంచి ప్రీఫైనల్, ఫిబ్రవరి మొదటివారంలో ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి మొదటివారంలో వార్షిక పరీక్షలు ఉంటాయని బోర్డు తెలిపింది.

పోలీస్ టు పొలిటికల్

(మొదటి పేజీ తరువాయి)

మలుపు తిరిగింది. "సాధారణంగా టాస్క్‌ఫోర్స్ బృందాలు, స్పెషల్ ఆపరేషన్ బృందాలు ఎన్నికల సమయంలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ బూత్‌లపై దృష్టిపెడతాయి. స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ పేరుతో ఈ బృందాలు తమకు వచ్చిన సమాచారం మేరకు ఏ నియోజకవర్గంలోనైనా పర్యటిస్తాయి. అనుమానితులను సోదా చేస్తాయి. వీరి వాహనాలను ఇతర తనిఖీ బృందాలు అడ్డగించవు" అని ఓ విశ్రాంత పోలీసు అధికారి వివరించారు. దీన్ని బట్టి రాధాకిషన్‌రావు తమకు ఉన్న అధికారాలను, వెసులుబాట్లను దుర్వినియోగం చేసి, డబ్బు తరలించి ఉంటారని దర్యాప్తు అధికారులు అంచనాకు వచ్చారు. ఎవరి కోసం డబ్బు తరలించారు? ఎవరికి అందజేశారు? అనే ప్రశ్నలకు రాధాకిషన్‌రావు నోరు విప్పితే.. రాజకీయ నాయకుల పాత్ర బయటకు వస్తుందని తెలుస్తోంది. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న రాధాకిషన్‌రావును కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకుని, విచారించేందుకు పంజాగుట్ట పోలీసులు సిద్ధమవుతున్నారు. ట్యాపింగ్‌తోపాటు.. నగదు తరలింపు వెనక ఉన్న రాజకీయ శక్తులెవరనేది రాధాకిషన్ విచారణలో తేలుతుందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. రాధాకిషన్‌ను ఏయే అంశాలపై ప్రశ్నించాలి? అనే దానిపై ఉన్నతాధికారుల బృందం ఇప్పటికే ఓ ప్రశ్నావళిని సిద్ధం చేసినట్లు సమాచారం. "పోలీసు వాహనాల్లో డబ్బులు తరలించాలని ఆదేశించిన నాయ



కులెవరు? ఎన్నిసార్లు నగదును తరలించారు? ఎక్కడి నుంచి ఎక్కడికి చేరవేశారు? ఎవరికి అందజేశారు? ఆ నగదును ఎక్కడి నుంచి సర్దుబాటు చేశారు? ఈ కుట్రలో ఇంకా ఎవరెవరికి భాగస్వామ్యం ఉంది?" అనే ప్రశ్నలకు రాధాకిషన్ నుంచి సమాధానాలు రాబట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ ప్రశ్నలకు రాధాకిషన్‌రావు నోరు తెరిస్తే.. గత ప్రభుత్వ పెద్దలు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు అరెస్టయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. మనీలాండరింగ్ కోణం ఉండడంతో.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కూడా రంగంలోకి దిగే సూచనలున్నాయి. కాగా, ఈ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుది తొలి అరెస్టు కాగా.. ఆయనను అదే రోజు సస్పెండ్ చేశారు. అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న కూడా 48 గంటలకు మించి జైలులో ఉన్న నేపథ్యంలో నిబంధనల ప్రకారం వారిని సస్పెండ్ అయినట్లే..! అయితే.. సోమవారం అధికారికంగా సస్పెన్షన్ ఉత్తర్వులు వెలువడతాయని డీజీపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

చంచల్‌గూడ జైలుపై నిరంతర నిఘా..!

ఫోన్ ట్యాపింగ్ సంచలన కేసు కావడంతో.. నిందితులు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న చంచల్‌గూడ జైలుపై ఉన్నతాధికారులు నిఘా పెంచారు. ప్రస్తుతం భుజంగరావు, తిరుపతన్న పోలీసు కస్టడీలో ఉండగా.. ప్రణీత్‌రావు, రాధాకిషన్‌రావు జైలులో ఉన్న విషయం తెలిసిందే..! దీంతో వారి బ్యారెక్‌లు, కదలికలు, ములాఖత్‌కు వస్తున్నవారిపై ఉన్నతాధికారులు నిఘా పెంచారు. ఎస్‌ఐబీ నుంచి డీఎస్పీ స్థాయి నేతృత్వంలోని ఓ బృందం ఈ నిఘాను పర్యవేక్షిస్తోంది.

అదుపులో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు..?

ఈ కేసులో ఇప్పటి వరకు ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ(ఓఎ్‌సడీ) రాధాకిషన్‌రావు, మాజీ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, ఐ న్యూస్ ఎండీ శ్రవణ్‌రావు నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే! వీరితోపాటు.. ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు కూడా పాత్రధారులేనని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఈ ఐదుగురిలో ఇద్దరు ఇప్పటికే విచారణకు హాజరయ్యారు. తాజాగా.. మరో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లను అదుపులోకి తీసుకుని, బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో విచారిస్తున్నట్లు తెలిసింది. వీరు గతంలో ఎస్‌ఐబీలో పనిచేశారా..? లేక టాస్క్‌ఫోర్స్‌లో రాధాకిషన్ టీమ్‌లో పనిచేశారా..? ఫోన్‌ట్యాపింగ్‌తో నేరుగా సంబంధం ఉందా? లేక రాధాకిషన్‌రావు ఆదేశాలతో వ్యాపారుల ప్రొఫైల్స్ తయారు చేసి, అక్రమ వసూళ్ల దందాకు పాల్పడ్డారా? అనే వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు.. భుజంగరావు, తిరుపతన్న కింద పనిచేసిన సిబ్బందిపైనా అధికారులు ఆరా తీస్తున్నారు.

కామారెడ్డి మునిసిపాలిటీలో నెగ్గిన అవిశ్వాసం

» చైర్‌పర్సన్ పదవిని కోల్పోయిన జాహ్నవి

» వనపర్తిలో హైడ్రామా..

బీఆర్ఎస్‌కు 8 మంది రాజీనామా

కామారెడ్డి/మహబూబ్‌నగర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కామారెడ్డి మునిసిపల్ కౌన్సిల్ పీఠాన్ని బీఆర్ఎస్ కోల్పోయింది. మునిసిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి 10 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా మద్దతు తెలిపారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ.. కామారెడ్డి మున్సిపాలిటీని కోల్పోవాల్సి వచ్చింది. కామారెడ్డి మునిసిపల్ చైర్‌పర్సన్‌పై ఈనెల 11 న కాంగ్రెస్ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీంతో అధికారులు శనివారం బలపరీక్ష సమావేశం నిర్వహించారు. కామారెడ్డి మున్సిపల్ కౌన్సిల్‌లో మొత్తం 49 మంది సభ్యులు ఉండగా.. అవిశ్వాసం నెగ్గడానికి 34 మంది సభ్యుల అవసరం ఉంది. అయితే, శనివారం జరిగిన బలపరీక్షకు కాంగ్రెస్ పార్టీకి చెందిన 27 మంది కౌన్సిలర్లు, బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది కౌన్సిలర్లు హాజరై అవిశ్వాసానికి మద్దతు తెలిపారు. దీంతో కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం నెగ్గిందని అధికారులు ప్రకటించారు. కాగా, కాంగ్రెస్ కౌన్సిలర్లు తనపై అవిశ్వాస తీర్మానం చెల్లుబాటు కాదని పేర్కొంటూ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఈనెల 12న తీర్పు వెలువడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు వనపర్తి మునిసిపాలిటీలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి షాక్ తగిలింది. కౌన్సిలర్లు ఎవరూ పార్టీని వీడొద్దన్న ఉద్దేశంతో చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌తో ఆయన రాజీనామా చేయించిన విషయం తెలిసిందే. అయితే, శనివారం 8 మంది కౌన్సిలర్లు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. గత మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ఐదుగురు సభ్యులు గెలువగా, ఆ తర్వాత బీజేపీ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఇద్దరు ఆ పార్టీలో చేరారు. టీడీపీకి ఒక కౌన్సిలర్ ఉండగా ఆమె కూడా కాంగ్రెస్‌కే మద్దతు తెలుపుతున్నారు. తాజాగా 8 మంది కౌన్సిలర్ల రాజీనామాతో కాంగ్రెస్ బలం 18కి చేరనుంది. దీంతో మొత్తం 33మంది కౌన్సిలర్లున్న వనపర్తి మునిసిపల్ పీఠాన్ని కాంగ్రెస్ చేజిక్కించుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

కేకేకు బీఆర్ఎస్ ఏం అన్యాయం చేసింది?

» ఆయనకు రెండుసార్లు రాజ్యసభ.. కూతురికి మేయర్ పదవి ఇచ్చాం

» కష్టకాలంలో పార్టీని వీడడం దురదృష్టకరం

» కాంగ్రెస్ పాలనలో అందరికీ అన్యాయం

» ఆరు నెలల్లో అధికారం బీఆర్ఎస్‌దే: హరీశ్



గజ్వేల్, మార్చి 30: "బీఆర్ఎస్ కేశవరావు(కేకే)కు రెండుసార్లు రాజ్యసభ ఎంపీగా అవకాశమిచ్చింది. ఆయన కూతురికి మేయర్ పదవి.. కొడుక్కి కార్పొరేషన్ చైర్మన్ పదవులు కూడా ఇచ్చింది. పార్టీలో పెద్ద మనిషిగా కేకేకు కేసీఆర్ ఎప్పుడూ గౌరవం ఇచ్చే వారు. కేసీఆర్ ఆయనకు ఏం అన్యాయం చేశారు? కష్టకాలంలో పార్టీని వదిలిపోవడం దురదృష్టకరం" అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని ఓ గెస్ట్‌హౌజ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. పార్టీ కష్టకాలంలో ఉండగా విడిచి పెట్టి వెళ్లిన వాళ్లను తర్వాత కాళ్లు మొక్కినా తీసుకోబోమని చెప్పారు. తమకు నష్టం చేసిన వారిని విడిచిపెట్టేది లేదని, లెక్కలు రాస్తున్నామని, తర్వాత వడ్డీతో సహా తీర్చుకుంటామన్నారు. రాష్ట్రంలో వంద రోజుల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆగమయ్యారని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నీటి బుడగలు అని, ఉద్దెర పథకాలు మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు. మళ్లా బోర్లు వేసే కాలం వచ్చిందని, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, ఆరు నెలలు ఓపిక పడితే భవిష్యత్తు బీఆర్ఎస్‌దేనని, మళ్లీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. గజ్వేల్ అభివృద్ధిని ఓర్వలేని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌కు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. గజ్వేల్ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేసిన రఘునందన్ గురుంచి గ్రామాల్లో చర్చ పెట్టాలని హరీశ్‌రావు సూచించారు.

అందరికీ పనులు చేశా

తాను మంత్రిగా ఉన్నప్పుడు అందరికీ అన్ని పనులు చేశానని, సమయాభావం వల్ల కడుపు నిండా మాట్లాడలేకపోయానని, ఇక నుంచి నా ప్రాణం అడ్డం పెట్టి అయినా కార్యకర్తల వెంట ఉంటానని హరీశ్‌రావు అన్నారు. ఏప్రిల్ 2న పూర్తిస్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడుకుందామని చెప్పారు.

అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఆసిఫాబాద్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే



కాగజ్‌నగర్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు కలెక్టర్

ఆసిఫాబాద్, మార్చి 30: లోక్‌సభ ఎన్నికలలో అర్హతగల ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. శనివారం కలెక్టరేట్‌నుంచి అంబేద్కర్‌చౌరస్తా వరకు స్వీప్‌ఆక్టివిటీస్‌లో భాగంగా చేపట్టిన 5కేరన్ కార్యక్రమాన్ని ఆయన అదనపుకలెక్టర్ దాసరివేణుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేరుగల ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. బూత్‌స్థాయిఅధికారులు వారిపరిధిలో సిబ్బం దితోకలిసి అర్హతగల ప్రతిఒక్కరూ ఓటు వేసేలా ప్రోత్సహించాలన్నారు. ఓటర్లుఓటు హక్కును వినియోగించుకోవడంతోపాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు ఓటువేసేలాచైతన్యపర్చాలన్నారు.

కాగజ్‌నగర్‌లో 5కే రన్..

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్‌లో స్వీప్, రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో శనివారం 5కే రన్ నిర్వహించారు. అదనపు కలెక్టర్ దీపక్‌తివారి జెండాఊపి రన్‌ను ప్రారంభించారు. త్వరలోజరిగే ఎంపీ ఎన్నికల్లో ప్రతిఒక్కరు కూడా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్లకుఅవగాహన పెం చేందుకు 5కేరన్ నిర్వహించినట్టు పేర్కొన్నారు. ఆర్డీవో సురేష్ మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల కోసం అంతా సిద్ధం చేసినట్టు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించినట్టు వివరించారు. డీఎస్పీకరుణాకర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సీఐ శంకరయ్య, ఎస్సైఅంజయ్య, సోనియా, డీకొండ రమేష్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపిరెడ్డి, ఎం.సుభాష్, ప్రధాన కార్యదర్శి మల్లేష్, తదితరులు, పాల్గొన్నారు. ఎస్పీఎం యాజమాన్యం, రెవెన్యూ అధికారులు అరటిపండ్లు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు.

వాహన తనిఖీల్లో భారీగా నగదు పట్టివేత



సోమగూడెం, రాపన్‌పల్లి అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద నగదు పట్టివేత

కాసిపేట, మార్చి 30: పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమ గూడెం చొప్పరిపల్లె వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద శనివారం తనిఖీల్లో ముగ్గురి వద్ద నుంచి రూ.6,93,200 నగదును పట్టుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలి పారు. వరంగల్‌కు చెందిన గంట మహేష్ వాహనంలో బెల్లంపల్లి వైపు వెళ్తుండగా తనిఖీ చేయగా రూ.1,20,700 నగదు పట్టుబడింద న్నారు. అలాగే వరంగల్‌కు చెందిన జరుపుల అమ్ము వరంగల్ నుంచి బెల్లంపల్లి వైపు వస్తుం డగా వాహనం తనిఖీ చేయగా రూ.2.75 లక్షలను స్వాధీనం చేసుకున్నామ న్నారు. దండేపల్లికి చెందిన మడిపెల్లి వెంకటేష్ వాహనంలో ఆసిఫాబాద్ వెళ్తుండగా తనిఖీ చేయగా రూ.2,97,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురి వద్ద లభించిన నగదు రూ. 6,93,200కు సరైన ఆధారాలు చూపక పోవడంతో సీజ్ చేసి ఎస్ఎస్‌టీ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

కోటపల్లి: మండలంలోని రాపన్‌పల్లి సమీపంలో గల అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసులు, ఎస్ఎస్‌టీ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో నగదు లభ్యమైంది. మహారాష్ట్రలోని అంకీసా గ్రామం నుంచి మంచిర్యాలకు వెళ్తున్న వాహనాన్ని తనిఖీ చేయగా ధర్మయ్య అనే వ్యక్తి వద్ద రూ.1,82,500 నగదు పట్టుబడినట్లు ఎస్ఎస్‌టీ టీం అధికారి మల్లయ్య పేర్కొన్నారు. వివాహ కార్యక్రమం నిమిత్తం దుస్తులు కొనుగోలు చేసేందుకు వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారని బాధితులు పేర్కొన్నారు. నగదుకు సంబంధించి సరైన పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు.

పగబట్టిన విధి

● ప్రమాదంలో తండ్రి...

అనారోగ్యంతో తల్లి మృతి



అమ్మమ్మతో చిన్నారులు

మందమర్రిటౌన్, మార్చి 30: విధి పగబట్టింది. చిన్నారులకు తల్లిదండ్రులను లేకుండా చేసింది. ఐదేళ్ళలోపు ఇద్దరు చిన్నారులను చూస్తుంటే ప్రతీ ఒక్కరు కంటతడిపెడుతున్నారు. పట్టణంలోని 1వ జోన్‌కు చెందిన శ్యాం, ఆయన భార్య భూమక్కలకు ఆర్తీక్, కార్తీక్ కుమారులు ఉన్నారు. శ్యాం తాపీమేస్త్రీగా పనిచేస్తూ మంచిర్యాలలో భవన నిర్మాణపనులకు వెళ్లి కాలుజారి కింద పడి మృతిచెందాడు. అతని భార్య భూమక్క అనారోగ్యానికి గురైంది. పేదరికం, పిల్లలు ఉండడంతో దిగులు పడుతూ మంచం పట్టింది. భూమక్క తల్లి కనకమ్మ ఇద్దరు పిల్లలు, కూతురును చూసుకుంటుంది. భూమక్కను ఆసుపత్రికి తీసుకువెళ్లగా మెదడులో కణితి ఉందని హైద్రాబాద్‌లోని నిమ్స్‌లో చేర్పించారు. అక్కడ ఆపరేషన్ చేశారు. అప్పటికే ఆమె పరిస్థితి విషమించిందని వైద్యులు తెలుపగా ఇంటికి తీసుకురాగా మూడు రోజుల క్రితం మృతిచెందింది. చిన్నారులకు తల్లి చనిపోయిన సంగతి కూడా తెలియడం లేదు. చిన్నారి కార్తీక్‌తో శుక్రవారం సాయంత్రం భూమక్క అంత్యక్రియలు నిర్వహించారు. తల్లిదండ్రులు మృతిచెందడం, అమ్మమ్మ వృద్ధురాలు కావడంతో చిన్నారులను ఎలా పోషించాలో తెలియడం లేదని కనకమ్మ రోదిస్తోంది. కాలనీ వాసులు ముందుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. శనివారం పలువురు స్వచ్ఛంద సంఘాల నాయకులు ఆర్థిక సహాయం అందించారు.

చిన్నారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న అధికారులు

మందమర్రి టౌన్, మార్చి 30: పట్టణంలోని 1వ జోన్‌కు చెందిన ఆర్తీక్ (6), కార్తీక్ (4) చిన్నారుల తండ్రి ప్రమాదంలో మృతి చెందగా తల్లి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న జిల్లా చైల్డ్ సెక్యూరిటీతోపాటు విద్యాశాఖ అధికారులు చిన్నయ్య, ఆనంద్‌లు శనివారం వారి గృహానికి వచ్చి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. చిన్నారుల పోషణతో పాటు విద్యాబోధన అందిస్తామని, వారిని దత్తత తీసుకుంటామని, ఆలోచించుకొని తెలియజేయాలన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చామని వారు తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు అందరూ అండగా ఉండాలని పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థినికి ఉపాధ్యాయుల చేయూత

వాంకిడి, మార్చి 30: వాంకిడి ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థిని సుభద్రకు శనివారం వాంకిడి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని సామెల గ్రామానికిచెందిన సుభద్ర వాంకిడి కస్తూర్బా గాంధి పాఠశాలలో ఇంటర్ చదువుతోంది. ఇరవై రోజుల క్రితం పాఠశాల బాత్‌రూమ్‌లో జారీ పడడంతో కాలుకు గాయమై నడవలేని పరిస్థితిలో ఉంది. విషయం తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నటరాజ్,తోటి ఉపాధ్యాయులు విద్యార్థిని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆమెకు రూ. 10వేలు నగదును అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి



సుదర్శన్ మృతదేహం



దేవి రక్షిత్ (ఫైల్)

జన్నారం, మార్చి 30 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో గల అటవీ శాఖ అతిథి గృహం వద్ద ప్రధాన రహదారిపై బొలేరో వాహనం, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో అక్కడికక్కడే ఒకరు మృతిచెందగా మరొకరు లక్షెట్టిపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన దేవి సుదర్శన్ (48), అతడి సోదరుడు రాజం కుమారుడు దేవి రక్షిత్(22)లు కలిసి బైక్‌పై దండేపల్లి మండలంలోని లింగాపూర్‌లో జరిగిన శుభాకార్యానికి వెళ్లారు. తిరిగి జన్నారం వస్తుండగా నిర్మల్ వైపు నుంచి లక్షెట్టిపేట వైపు వెళ్తున్న బొలేరో వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో దేవి సుదర్శన్ అక్కడికక్కడే మృతిచెందగా దేవీ రక్షిత్‌కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 అంబులెన్స్‌లో లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రక్షిత్ మృతిచెందాడు. మృతుడు సుదర్శన్ జగిత్యాలలోని టింబర్ డిపోలో పనిచేస్తున్నాడు. సుదర్శన్‌కు భార్య, ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. రక్షిత్ తండ్రి రాజం బెల్లంపల్లి పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు అడిషనల్ ఎస్ఐ సర్కార్ తెలిపారు.

తెలుగు వెలుగుపై విస్తరణ ఉపన్యాసం

బెల్లంపల్లి, మార్చి 30: బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం తెలుగు పాఠాలు- వెలుగు బాటలు అనే అంశంపై ప్రత్యేక విస్తరణ ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కళాశాల చేపడుతున్న వినూత్న, విభిన్న కార్యక్రమాల్లో భాగంగా బెస్ట్ ప్రాక్టీస్ కింద ప్రత్యేక అంశాలపై అన్ని గ్రూపుల విద్యార్థులకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు అధ్యాపకులు కంబాల మురళీకృష్ణ రీసోర్స్‌పర్స న్‌గా తెలుగు పాఠాలపై విద్యార్థులకు విస్తరణ ఉపన్యాసం ఇచ్చారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీలత, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

జైభీమ్ సైనిక్ దళ్ మండల అధ్యక్షుడిగా జీవన్

దండేపల్లి, మార్చి 30: మ్యాదరిపేట(మదాపూర్) గ్రామానికి చెందిన రాపల్లి జీవన్ దండేపల్లి మండల జై భీమ్ సైనిక్‌దళ్(జేబీఎస్‌డీ) అధ్యక్షుడిగా నియమితులయ్యారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో జైభీమ్ సైనిక్‌దళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి దయాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కన్వీనర్ ఆసాది పురుషోత్తం, జిల్లాఅధ్యక్షుడు ఎర్రొల్లనరేష్ ఆధ్వర్యంలోజీవన్‌కు నియమాక పత్రాన్ని అందజేశారు. గ్రామస్థాయి నుంచి జై భీమ్ సైనిక్‌దళ్ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.



కుష్టు వ్యాధి అనుమానితులకు వైద్యపరీక్షలు

వాంకిడి, మార్చి 30: మండల కుంద్రంలోని ప్రభుత్వవైద్యశాలను శనివారం డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్‌నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఈనెల 11నుంచి 24వ తేదీవరకు మండలవ్యాప్తంగా నిర్వహించిన కుష్టు వ్యాధి అనుమానితుల గుర్తింపుకార్యక్రమంలో నమోదుచేసిన అనుమానితులకు పరీక్షలు జరిపారు. కుష్టువ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి చికిత్సలు చేయించుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి వినయ్, హెచ్‌ఈవో రవిదాస్, శ్యాంలాల్, సిబ్బంది రాషద్, రాజు దతితరులు పాల్గొన్నారు.

- జిల్లాలో వ్యసనంగా మారిన ఐపీఎల్ బెట్టింగ్
- ఈజీ మనీ కోసం యువకుల ఆరాటం
- ప్రతీ సంవత్సరం రూ.లక్షల్లో బెట్టింగ్
- వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే
- గ్రామాల్లో కూడా ఆగని బెట్టింగ్

ఎన్నికల హోరు.. క్రికెట్ జోరు



బెజ్జూరు, మార్చి 30: సార్వత్రిక ఎన్నికల ప్రకటనతో రాజకీయ హోరు కొనసాగుతోంది. దీనికి క్రికెట్ జోరు జతకానుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)క్రికెట్ సమరం శుక్రవారం మొదలైంది. దేశంలో ఎక్కువ మంది ఆదరించే క్రికెట్ పోటీలు ఒకవైపు.. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు మరోవైపు కొనసాగుతుండటంతో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా సందడి వాతావరణం నెలకొంది. గతంలో జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌కు బానిసై ఎంతోమంది యువత ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. క్రికెట్ క్రీడ అంటేనే చిన్నారుల నుంచి యువకుల వరకు ఎంతో క్రేజ్. గతంలో క్రికెట్ చూస్తూ ఆటగాళ్లను అనుకరిస్తూ మైదానంలో క్రికెట్ ఆడే యువత ఇప్పుడు కొత్త పంథాను మార్చుకుంది. మైదా నంలో ఆడాల్సిన క్రికెట్‌కు ఫుల్‌స్టాప్ పెట్టేసి అరచేతిలో ఉన్న సెల్‌ఫోన్‌లో లేదంటే టీవీల ముందు చేరి బెట్టింగ్ అనే మహమ్మారిని తమ జీవితంలోకి ఆహ్వానిస్తున్నారు. దీంతో అటు ఆరోగ్యపరంగా, ఆర్థిక పరంగానే కా కుండా తల్లిదండ్రులను సైతం క్షోభకు గురి చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం మార్చి, ఏప్రిల్ వచ్చిందంటే చాలు క్రికెట్ ప్రేమికులకు వినో దాన్ని అందిస్తోంది ఐపీఎల్. ఈ ఐపీఎల్ క్రికెట్ ద్వారా యువత పెడదోవ పడుతోంది. ఈజీగా మనీ సంపాదనే ధ్యేయంగా బెట్టింగ్ వైపు అడుగులేస్తూ జేబులను గుల్ల చేసుకు ంటున్నారు. గతంలో ముఖ్యమైన పట్టణా ల్లోనే పరిమితమైన ఈ వికృతక్రీడ ఇప్పుడు పల్లెలకు కూడా పాకుతోంది. మ్యాచ్ జరిగే సమయంలో యువత చేతిలో డబ్బులు లేక పోతే తల్లిదండ్రులు ప్రేమతో ఇచ్చిన ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్ లేదా బంగారు గొలుసులను తాకట్టు పెట్టి బెట్టింగ్ చేస్తున్నారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పట్టణాలతోపాటు వివిధ మండలాల్లోని మారుమూల గ్రామాల్లో కూడా ఇదే తంతు నడుస్తోంది. తాను కట్టిన జట్టు, ప్లేయర్ గెలవాలనే ఆకాంక్షతో చదువు లను సైతం పక్కన పెట్టి టీవీలను లేదంటే సెల్‌ఫోన్‌లకు అతుక్కుంటున్నారు. తీరా ఆ ప్లేయర్ గెలవకపోతే ఒత్తిడికి గురవుతున్నారు. అప్పు చేసి బెట్టింగ్‌లు పెట్టి ఒకవేళ డబ్బులను పోగొట్టుకుంటే వాటిని ఎలా తీర్చాలో తెలియక సతమతమవుతున్నారు. కొంతమంది గతంలో ఆత్మహ త్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. కాగా ఈ వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే సాగుతుండటంతో విషయం బయటకు పొక్కడం లేదు. ముఖ్యంగా ఈ వ్యవహారాన్ని అడ్డుకుందామని పోలీసులు యత్నిస్తున్నా చిన్న సాక్ష్యం కూడా దొరకడం లేదు. ఏ పది మంది యువకులు కలిసినా ఐపీఎల్‌కు సంబంధించిన విషయాలు మాట్లాడుకోవడమే తప్ప వేరే విషయాలు చర్చించకపోవడం గమనార్హం.

● రేటింగ్సే బెట్టింగ్‌కు ఆధారం..

మ్యాచ్‌లో పాల్గొంటున్న జట్లకు రేటింగ్స్ బలాబలాలను బుకీలు ఇస్తున్నారు. బలంగా ఉన్న జట్టుకు తక్కువ రేటింగ్ బలహీన జట్టుకు ఎక్కువ రేటింగ్ ఇస్తూ యువత జీవితాలతో బుకీలు ఆటలు ఆడుకుంటున్నారు. బెట్టింగ్‌లో కోల్పోయిన వస్తువులను వెనక్కి తీసుకురాలేక, ఇంట్లో నిజాన్ని చెప్పలేక మనోవ్యథ అనుభవిస్తున్నారు. ప్రతీ ఐపీఎల్ క్రీడల్లో కొందరు ఉన్నదంతా పోగొట్టుకుంటూ మరి కొందరు లక్షలు సంపాదిస్తున్నారు. బెట్టింగ్‌లపై పోలీసులు నజర్ పెట్టినా వారికి చిక్కకుండా చాకచక్యంగా తప్పించు కుంటున్నారు. అయితే గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని బెట్టింగ్‌పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. డిజిటల్ సేవలను మంచి పనులకు ఉప యోగించుకోవాల్సింది పోయి చెడు మార్గానికి విని యోగించుకునేందుకు యువత మొగ్గు చూపుతోంది. మ్యాచ్‌కు సంబంధించి వ్యవహారమంతా వాట్సాప్, షైక్, మెసెంజర్ల రూపంలో ఆన్‌లైన్‌లో సాగుతోంది. మ్యాచ్ ప్రారంభమైన 20నిమిషాల ముందే ఆయా జట్ల బలా బలాలపై బెట్టింగ్ కాస్తున్నారు. పందెంలో గెలిచినా ఓడినా డబ్బు ఆన్‌లైన్‌లోనే బదిలీ అవుతుంది. ఈ వ్యవహార మంతా గుట్టుచప్పుడు కాకుండా ఎవ్వరికి తెలియకుండా కొనసాగుతోంది. పోలీసులు దీనిపై పటిష్ట నిఘా పెట్టి కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

● బెట్టింగ్ అంతా ఫోన్‌లోనే..

జిల్లాలో పలుచోట్ల మండల కేంద్రాల్లో ఈ తరహా దందా ఎక్కువగా సాగుతోందని సమాచారం. బెట్టింగ్ రాయుళ్ల కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులు, రిజిస్టర్లు మెయింట నెన్స్ చేస్తున్నారంటే ఏ తరహాలో దందా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఒంటిపూట బడులు ఉండటంతో మధ్యాహ్నం, రాత్రి వేళలో ఏ ఆటగాడిపై ఎవరు ఎంత చెల్లిస్తారు.. వారు అనుకున్న విధంగా ఆ ఆటగాడు ఆడి టార్గెట్‌కు అయితే ఆ డబ్బులను ఏ విధంగా తీసుకోవాలనే దానిపై చర్చలకు ప్రత్యేక సమావేశాలు సాగిస్తున్నారు. లేదంటే సెల్‌ఫోన్‌లతో చర్చ లకు దిగి ఏ ఆటగాడిపై ఎంత పెడుతున్నారనే విషయా లను స్పష్టం చేసుకొని బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేసి అందులో ముందుగానే యువకులు తమ పేర్లను నమోదు చేసుకొని బెట్టింగ్‌లకు పాల్పడుతూ, ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా చూసుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగు తున్న కొద్దీ బెట్టింగ్ రాయుళ్లు తమ పంథా మార్చుకుంటున్నారు. గతంలో మాదిరిగా కాకుండా ఇప్పుడు అంతా బెట్టింగ్ సెల్‌ఫోన్‌లోనే కొనసాగుతోంది. ఈసారి లోక్‌సభ ఎన్నికలతో పాటు ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతుండటంతో వీటిపై బెట్టింగ్ జోరుగా సాగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు ఎన్ని ఓట్ల మెజారిటీ వస్తుంది ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు డిపాజిట్ దక్కుతుందా లేదా అని అభ్యర్థులపై బెట్టింగ్ జరగనుందని.. మరోవైపు ఐపీఎల్‌లో ఏ బాల్‌కు ఎన్ని పరుగులు చేస్తారు.. ఎవరి వికెట్ ఎవరు తీస్తారు.. ఇలా రకరకాల అంశాలపై పందెం కాస్తారనే అంచనాలున్నాయి.

సంక్షిప్త సమాచారం..

ఆసిఫాబాద్: జిల్లాలో రోజురోజుకు అత్యధిక ఉష్ణోగ్రతలునమోదవుతున్నాయి. శనివారం జిల్లాలో 42.7డిగ్రీల అత్యధికఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

పెంచికలపేట: మండలకేంద్రంలోని జడ్పీఎస్ పాఠశాలలో పదవతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు జాగృతిఅధ్యక్షుడు శ్రీనివాస్ శనివారం జ్యూస్‌పంపిణీ చేశారు.

వాంకిడి: వాంకిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు శనివారం ప్రభాత్‌అగ్రిబయోటెక్ లిమిటెడ్ కార్పొరెట్ వారు ఉచితంగా నీటిశుద్ధి యంత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కంపెనీ సేల్స్ ఆఫీసర్ అశోక్‌రెడ్డి, గాదేశివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ రూరల్: ఆసిఫాబాద్ బార్ అసో సియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా ఎన్నికైన రాపర్తి రవీందర్, రాజీవ్‌రెడ్డిని శనివారం బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు విశాల్, శ్రీనివాస్, గణేష్, మల్లయ్య, ప్రకాష్, పెంటయ్య, వినోద్, సాయి, రవిపాల్గొన్నారు.

జైనూరు: జైనూరు మాజీమార్కెట్‌కమిటీ చెర్మన్ కుంర భగ్వంత్‌రావ్ సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందండంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీఎంపీ అభ్యర్థి ఆత్రంసుగుణ శనివారం పరామ ర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుటుంబానికి ఆమె ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

బెజ్జూరు/చింతలమానేపల్లి/పెంచికలపేట: ఈనెల 18నుంచి ప్రారంభమైన పదిపరీక్షలు శనివా రంతో ముగిశాయి. విద్యార్థులు ఒకరికొకరు వీడ్కోలు తెలుపుకున్నారు. హాస్టల్ విద్యార్థులు ఇంటి బాటపట్టారు.

కెరమెరి: ప్రభుత్వం ఉపాధిహామీ కూలీల వేత నాన్ని రూ.300లకుపెంచిందని ఎంపీడీవో కృష్ణా రావు తెలిపారు. శనివారం నాగల్‌గొందిలో ఉపాధి హామీపనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ జాబ్‌కార్డుఉండి అర్హులందరూ ఉపాధిపనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలి

● వీసీలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్



వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు

ఆసిఫాబాద్, మార్చి 30: లోక్‌సభ ఎన్నికల ప్రవ ర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానఅధికారి వికాస్‌రాజ్ అన్నారు. శని వారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర అదనపు కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, ఆర్డీవోలు, ఎన్నికల అధికారుల తో సమీక్షసమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా మాట్లా డుతూ ఏప్రిల్18న గెజిట్‌నోటిఫికేషన్ విడుదల అవు తుందన్నారు. 25వతేదీ వరకు నామినేషన్లు, 26న పరి శీలన, 29న ఉపసంహరణ, మే13నపోలింగ్, జూన్4న కౌంటింగ్ ఉంటుందన్నారు. జూన్6న ఎన్నికలప్రక్రియ ముగుస్తుందన్నారు. అప్పటివరకు ఎన్నికల నియ మావళిని అమలులో ఉంటుం దని తెలిపారు. భారత ఎన్నికల సంఘం గుర్తించిన 12రకాల గుర్తింపుకార్డుల ద్వారా అర్హతగల ప్రతిఒక్కరు ఓటుహక్కు వినియోగిం చుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్ట మైన చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సమర్థవంతమైన ఎన్నికల నిర్వహణ కొరకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

సిర్పూర్(టి), మార్చి 30: సిర్పూర్(టి) ఎంపీపీ సువర్ణపై సభ్యులు పెట్టిన అవిశ్వాసం నెగ్గిందని ఆర్డీవో కె సురేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ సువర్ణపై ఎంపీటీసీ సభ్యులు నెలరోజుల క్రితం పెట్టిన అవిశ్వాసంపై ఎంపీపీ హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు స్టే విధించింది. అనంతరం సభ్యులకు ఆర్డీవోకు దర ఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, అవిశ్వాసం పెట్టుకోవచ్చని తెలియజేయడంతో సభ్యులు ఆర్డీ వోకు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో మండలంలో 8మంది ఎంపీటీసీలు ఉండగా ఏడుగురు సమావే శానికి హాజరై ఎంపీపీకి వ్యతిరేకంగా చేతులెత్తారు. దీంతో అవిశ్వాసం నెగ్గిందని ఆర్డీవో ప్రకటించారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులకు సమర్పిస్తామన్నారు. ఈ సందర్భంగా కౌటాల సీఐ సాదిక్ పాషా, ఎస్సై దీకొండ రమేష్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా అవిశ్వాస సమయానికి 20 నిమిషాల ముందు మహారాష్ట్ర క్యాంపులో ఉన్న సభ్యులు వాహనాల్లో ఒక్కసారిగా ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు.

క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎదగాలి

వాంకిడి, మార్చి 10: క్రీడాకారులు జిల్లా,రాష్ట్ర స్థాయికి ఎదగాలని జడ్పీటీసీ అజయ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలో నిర్వహించిన మహోర్ కార్ నితిన్‌స్మారక క్రికెట్‌పోటీల్లో గెలుపొందిన విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు. పోటీల్లో గెలుపొందిన దైలీజట్టుకు మొదటిబహుమ తిగా రూ.20,000వేలు, నాని సెలక్షన్స్ జట్టుకు రెండో బహుమతిగా రూ.10,000, షీల్డు అందజేశా రు. కార్యక్రమంలో నిర్వాహకులు అరున్ మహోల్ కార్, బీఎస్‌పి జిల్లా అధ్యక్షుడు మహోల్‌కార్ అశోక్, ఎస్ఎంసీ మాజీ డైరెక్టర్ అన్వర్ పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

కాగజ్‌నగర్, మార్చి 30: కాగజ్‌నగర్ సంజీవయ్య కాలనీ సమీపంలో నిర్మించే అండర్‌బ్రిడ్జి స్థలా న్ని శని వారం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పరిశీలిం చారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను కాలనీ వా సులను అడిగి తెలుసుకున్నారు. అండర్ బ్రిడ్జి నిర్మాణంతో ఎంతమంది ఇండ్లు పోతున్నాయి..? ఎంతమేర నష్టం వాటి ల్లుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, మార్చి 30: జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అద నపుకలెక్టర్(రెవెన్యూ) దాసరి వేణు, జిల్లాపౌరసరఫరాల శాఖాధికారి తారా మణి, జిల్లావ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్‌రావు, పౌరసరఫరాల మేనేజర్ నర్సింహారావుతో కలిసి వరిధాన్యం కొనుగోళ్లపై వ్యవసాయ, సహకార, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్‌మిల్లర్లకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్ర మానికి హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించాలన్నారు. జిల్లాలో37 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, నీడసౌకర్యం కల్పించాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఏ-గ్రేడ్ రకానికి రూ.2203, సాధారణరకానికి రూ.2183మద్దతు ధర నిర్ణయించామన్నారు.

రైలు నుంచి పడి ఒకరు మృతి

సిర్పూర్(టి), మార్చి 30: జార్ఖండ్ రాష్ట్రం గార్వా జిల్లా, టెనర గ్రామానికి చెందిన దిలీప్‌కుమార్ సింగ్(22) హైద రాబాద్‌కు వెళ్తుండగా సిర్పూర్(టి) రైల్వేస్టేషన్ సమీపంలో రైలునుంచి పడిమృతిచెందినట్లు రైల్వేహెడ్ కానిస్టేబుల్ కె సురేష్‌కుమార్ తెలిపారు. మృతుడి వద్ద లభించిన మొబైల్ ఫోన్ నుంచి అతనితల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని సిర్పూర్ (టి) ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు..

ఆసిఫాబాద్, మార్చి 30: ఆసిఫాబాద్ పట్టణం లోని కలెక్టరేట్ రోడ్డులో శనివారం ద్విచక్రవాహనం ఢీకొట్టిన సంఘటనలో దొడ్డికార్ హీరాచంద్(75) మృతిచెందినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. చిర్రకుంట గ్రామానికి చెందిన హీరాచంద్ పట్టణంలో జరిగే వారసంతలో సరుకులు కొనేందుకు కలెక్టరేట్ రోడ్డులో నడుచు కుంటూ వస్తున్నాడు. ఈ క్రమంలో దహెగాం మండలం లగ్గాం గ్రామానికి చెందిన శివ బైక్‌తో హీరాచంద్‌ను వెనుకనుంచి వచ్చి ఢీకొట్టాడు. దీంతో హీరాచంద్‌కు గాయపడి కిందపడిపోయాడు. గమ నించిన స్థానికులు ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కాగజ్‌నగ ర్‌కు తరలించగా అక్కడ చికిత్సపొందుతూ మృతి చెందాడు. మృతుడి సోదరుడు గులాబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.



ఉత్పత్తిపై ఉన్న ఆసక్తి రక్షణపై లేదు

మందమర్రి టౌన్, మార్చి 30: సింగరేణిలో యాజమాన్యానికి ఉత్పత్తి ఉత్పాద కతపై ఉన్న శ్రద్ధ.. కార్మికుల రక్షణపై లేదని ఏఐటీయూసీ బ్రాంచికార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, కంది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మందమర్రి ఏరియాలోని కేకే5గనిపై కార్మికులను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్పత్తికి పాటుపడుతున్న కార్మికులకు పనిముట్లు ఎందుకు ఇవ్వడం లేదని మండిపడ్డారు. కార్మిక కాలనీలకు తాగునీరు కూడా సక్రమంగా సరఫరా చేయడం లేదన్నారు. కార్మికులకు హ్యాండ్‌గ్లౌజ్‌లు, బూట్లు, బోల్టర్‌మిషన్‌లు, రేడి యం జాకెట్లు నాణ్యమైనవి ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం తక్ష ణమే ఈ పనిముట్లను పంపిణీ చేయాలని, లేని పక్షంలో గుర్తింపు సంఘంగా కార్మికులతో కలిసి ఆందోళనలను చేపడతామన్నారు. దీనికి సంబంధించి స్థానిక జీఎంతో కూడా చర్చిస్తామని తెలిపారు. సమావేశంలో పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, ప్రేంలాల్, తదితరులు పాల్గొన్నారు.

సంజీవరెడ్డిని కలిసిన ఐఎన్టీయూసీ నాయకులు

మందమర్రి టౌన్, మార్చి 30: సింగరేణి కోల్‌మైన్స్ లేబర్‌యూనియన్ ఐఎన్‌టీ యూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డిని ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీసవేతనాల సలహా మండలిచైర్మన్ జనక్‌ప్రసాద్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఐఎన్టీయూసీ కార్యనిర్వాహణ అధ్యక్షుడుగా విజిత్‌రెడ్డిని ఇటీవల నియ మించినందుకు గాను ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనక్‌ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణిలో ఐఎన్టీయూసీని అగ్ర స్థాయికి తీసుకువెళ్లిన ఘనత సంజీవరెడ్డిదేనన్నారు. కార్యక్రమంలో నాయకులు కాంపెల్లి సమ్మయ్య, సిద్దంశెట్టి రాజమౌళి, శంకర్‌రావు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం

శ్రీరాంపూర్, మార్చి 30: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే6 గనిపై శనివారం ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో అధికారులు రిటైర్డ్‌ఉద్యోగులను సన్మానిం చారు. గనిమేనేజర్ తిరుపతి ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో సత్కరించి, వారికి రావాల్సిన బెనిఫిట్స్‌ను అందజేశారు. విశ్రాంతజీవితాన్ని ఆనం దంగా గడపాలని సూచించారు. కార్యక్రమంలో రక్షణాధికారి శ్రీనివాస్, సంక్షేమాధి కారి కె సునీల్ కుమార్, ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి ముష్కె సమ్మయ్య, పిట్ కార్యదర్శి సంగం సదానందం, కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

రిటైర్డ్ కార్మికులకు సన్మానం

బెల్లంపల్లి: పట్టణంలోని శాంతిఖనిగనిలో పదవీవిరమణ పొందిన ఫిట్టర్ కార్మి కుడు బోళ్ల వెంకటసుబ్బారావును శనివారం గనిపై అధికారులు ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో గనిమేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా, రక్షణాధికారి రాజు, పిట్ ఇంజనీర్ రాంబాబు, అధికారులు ముస్తాఫా, ప్రవీణ్, పూర్ణచందర్, సత్యనారా యణ, తిరుపతిగౌడ్, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

వెల్డరు పోస్టులు మంజూరు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న అభ్యర్థులు

శ్రీరాంపూర్, మార్చి 30: సింగరేణి ఇటీవల విడుదలచేసిన ఎక్స్‌టర్నల్ ఉద్యోగ నోటిఫికేషన్‌లో ఐటీఐ వెల్డర్‌ట్రేడ్ వారికి పోస్టులు మంజూరు చేయాలని సంబంధిత అభ్యర్థులు కోరారు. ఈ మేరకు శనివారం వారు సింగరేణి సీఎండీ ఎన్ బలరాం నాయక్‌ను గోదావరి ఖనిలో కలిసి వినతి పత్రం అందించారు. తమ తాతలు, తం డ్రుల నుంచి తాము సింగరేణి ప్రాంతంలో నివసిస్తున్నామని, సంస్థలో ఉద్యోగం పొంది సేవలందించాలని ఐటీఐలో వెల్డర్ ట్రేడ్ చేశామన్నారు. ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్‌లో వెల్డర్ అభ్యర్థులకు పోస్టులు కేటాయించ లేదన్నారు. దీనివల్ల సింగరేణిలో వెల్డర్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న తాము ఎంతో నిరాశ చెందామని పేర్కొన్నారు. యాజమాన్యం పునరాలోచించి ఎక్స్‌టర్నల్ అభ్యర్థులకు వెల్డర్ ట్రేడ్‌ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో శ్రీపెల్లి రాజు, వంశీకృష్ణ, రాకేష్, సందీప్, కృష్ణ, తదితరులున్నారు.

ఎన్నికల విధులంటేనే భయపడుతున్న క్లర్కులు

మందమర్రి టౌన్, మార్చి 30: సింగరేణిలో పనిచేస్తున్న క్లర్కులు ఎన్నికల విధులు అంటేనే భయపడి పోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న తాము అనేక విధాలుగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికలు జరిగే రోజు సింగరేణి ఉద్యోగులకు వేతనంతో కూడిన మస్టరును యాజమాన్యం ఇస్తుంది. కానీ క్లర్కులకు వేతనంతో కూడిన మస్టరు ఇవ్వడం లేదని వాపో తున్నారు. వారు పనిచేసిన రోజును స్పెషల్‌లీవు కింద పరిగణిస్తున్నారని క్లర్కులు పేర్కొంటున్నారు. జీతం లీవులో ఈ మస్టరు ఉండదని, లాభాల వాటాకు ఈ మస్టరు లెక్కలోకి రాదని, అదే విధంగా టీఏ, డీఏలు కూడా ఇవ్వడం లేదని, ఒకవేళ ఇచ్చినా వాటిని రికవరీ చేస్తున్నారని మొత్తుకుంటు న్నారు.

ఈ పార్లమెంట్ ఎన్నికల సంద ర్భంగా నైనా సింగరేణి యాజమాన్యం ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలన్నారు. స్పెషల్ లీవు కాకుండా ఆన్‌డ్యూటీ మస్టర్ అయినా కట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

కార్మికుల సమస్యలు తెలుసుకున్న నాయకులు

శ్రీరాంపూర్, మార్చి 30: సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వర్‌రావు శనివారం శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలను సందర్శించారు. పలువురు కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. వాటిని వినతిపత్రం రూపంలో ఆయా ఏరియాల అధికారులకు అందించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు డేగల ప్రవీణ్‌కుమార్, సుమన్, లక్ష్మణ్, వెంకటేష్, గునిగంటి నర్సింగరావు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని చేరుకున్న ఆర్కే న్యూటెక్ గని

శ్రీరాంపూర్, మార్చి 30: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గని శుక్రవారం రాత్రి షిఫ్ట్‌తో నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకుంది. శనివారం గని ఆవరణలో ఏర్పాటు చేసిన సమా వేశంలో జీఎం బి సంజీవరెడ్డి గని ఉద్యోగులను అభినం దించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. రెండేళ్లుగా న్యూటెక్ గని వందశాతం ఉత్పత్తి సాధించడం హర్షణీయమని ఆయన పేర్కొన్నారు. ఇది అందరి కృషితో జరిగిందని, అందరూ అభినందనీయులన్నారు. కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ రాముడు, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, మేనేజర్ స్వామిరాజు, రక్షణాధికారి కొట్టె రమేష్, పిట్ కార్యదర్శి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులను అభినందిస్తున్న జీఎం